# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు

సంపుటి : 01 | సంచిక : 96 | వరంగల్ | బుధవారం, 24 డిసెంబర్ 2025 | పేజీలు : 03




## అర్చక ఉద్యోగుల సమస్యను పరిష్కరించాలి

- నేడు నల్లగొండలో అర్చక ఉద్యోగుల సదస్సు
- తెలంగాణ రాష్ట్ర అర్చక ఉద్యోగ జేఏసీ కన్వీనర్ డి వి ఆర్ శర్మ

3



3 లో

# సేంద్రియ వ్యవసాయం వైపు రైతులను ప్రోత్సహించాలి

- స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి
- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

# ఇలాగైతే ఎలా?

- అంతంత మాత్రంగానే పశు వైద్యశాల పనితీరు!
- పేరుకే పశు వైద్యశాల.. మూగజీవాలకు అందని వైద్యం

2 లో





**WANTED** విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745



# ఇలాగైతే ఎలా?

- అంతంత మాత్రంగానే పశు వైద్యశాల పనితీరు!
- పేరుకే పశు వైద్యశాల.. అందని వైద్యం






**పాలకుర్తి వాణి, పాలకుర్తి టౌన్ :** పాలకుర్తి మండల కేంద్రంలో ప్రాథమిక పశు వైద్యశాల పనితీరుపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పేరుకే వైద్యశాల అని.. మందులు, సిబ్బంది కానరారని ప్రజలు వాపోతున్నారు. పశువులకు కనీస వైద్యం దక్కడం లేదని ఆరోపిస్తున్నారు. మందుల కరవు, ఎప్పుడు వెళ్లిన డాక్టర్ అందుబాటులో లేకపోవడం బాధాకరమని రైతులు వాపోతున్నారు. 1962 సేవలు కూడా అందుబాటులో లేవని, పాలకులు కూడా పట్టించుకోవడం లేదని జక్కుల రాజు ఆరోపిస్తున్నారు.

### పశు వైద్య శాల నిధులు ఏమౌతున్నాయి?

జక్కుల రాజుకు చెందిన సొంత లేగ దూడకు లంపి వైరస్ ఇటీవల సోకింది. 2 సార్లు 1962కి కాల్ చేసిన ఫలితం లేదు, పలు మార్లు పశువైద్యశాలకి వెళ్లిన డాక్టర్ అందుబాటులో లేరు. దీనితో దిక్కుతోచని స్థితిలో ప్రైవేటు మందులు వాడిన ఫలితం దక్కలేదు. ఇకనైన అధికారులు స్పందించి పాలకుర్తి మండల కేంద్రంలో పశువైద్య శాలలో అన్ని వసతులు రైతులకు కల్పించేలా చూడాలని యువ రైతు జక్కుల రాజు కోరుతున్నారు. ఈ విషయంపై పశు వైద్యాధికారిని వివరణ కోరగా చరవాణి లో స్పందించలేదు.

## మంత్రి సురేఖకు వినతి పత్రం అందజేత



**పాలకుర్తి వాణి, హనుమకొండ:** బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాల విద్యా ప్రధాత మహాత్మా జ్యోతి రావ్ పూలే విగ్రహాన్ని వరంగల్ శివనగర్ లో ఏర్పాటు చేస్తున్నామని మహాత్మా జ్యోతిరావ్ పూలే విగ్రహ కమిటీ అధ్యక్షుడు చిర్ర రాజేష్ ఖన్నా, కార్యదర్శి రేణుకుంట్ల శివ తెలిపారు. వారి ఆధ్వర్యంలో మంగళవారం రాష్ట్ర అటవీ పర్యావరణ, దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖకు సభ్యులు వినతి పత్రం అందజేశారు. ఆమె సానుకూలంగా స్పందించి విగ్రహ ఏర్పాటులో తనవంతుగా అవసరమైన సహాయం చేస్తానని అన్నారు.మంత్రి కొండా సురేఖ కలిసిన వారిలో అధ్యక్షులు చిర్ర రాజేష్ ఖన్నా, కార్యదర్శి రేణుకుంట్ల శివ, 35 వ డివిజన్ కార్పొరేటర్ సోమిశెట్టి ప్రవీణ్, స్థానిక కాంగ్రెస్ నాయకులు రామ్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



## పాలకుర్తి సర్పంచ్‌కు సన్మానం

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** పాలకుర్తి గ్రామ సర్పంచ్ కమ్మగాని విజయ నాగన్నను పాలకుర్తి నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు గొల్లపెల్లి సోమశేఖర్ ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ కార్యక్రమం లో గౌరవ అధ్యక్షులు ముక్కెర సోమయ్య, ప్రధాన కార్యదర్శి జంపాల సోమేశ్వర్,కోశాధికారి జంపాల కృష్ణమూర్తి,ఉపాధ్యక్షులు జంపాల కృష్ణ,కార్యదర్శి గొల్లపెల్లి రాజశేఖర్, ప్రచారకార్యదర్శి జంపాల శ్రీనివాస్,కార్యవర్గ సభ్యులు అన్నందాస్ హరీష్,గొల్లపెల్లి గణేష్, ఆర్. వెంకటేష్, జె. శ్రీధర్,ఎం. సురేష్,జె సంతోష్,ఎం. అంజయ్య,జె. సోమనర్సయ్య ఎం. నర్సయ్య ఎం. స్వామి జె. సోమయ్య తదితరులు పాల్గొన్నారు.




## 'మీ డబ్బు.. మీ హక్కు' ప్రత్యేక అవగాహన

**పాలకుర్తి వాణి, జనగామ :** భారత ప్రభుత్వ ఆర్థిక మంత్రిత్వ శాఖ (డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ - DFS), తెలంగాణ రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ (SLBC), తెలంగాణ ఆదేశాల మేరకు, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (RBI) సమన్వయంతో "మీ డబ్బు - మీ హక్కు" అంశంపై ప్రత్యేక అవగాహన, క్లెయిమ్ సెటిల్‌మెంట్ శిబిరాన్ని మంగళవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించారు. బ్యాంకులు, బీమా సంస్థల వద్ద పెండింగ్‌లో ఉన్న అనాధరించబడిన (Unclaimed) డిపాజిట్లు, బీమా మొత్తాలు, ఇతర ఆర్థిక ఆస్తులపై ప్రజలకు అవగాహన కల్పించడం, అలాగే వాటి పరిష్కారాన్ని సులభతరం చేసే ప్రధాన ఉద్దేశ్యముగా ఏర్పాటు చేసిన.. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌బాషా షేక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కలెక్టర్ మాట్లాడుతూ.. బ్యాంక్ డిపాజిట్లు, బీమా క్లెయిమ్‌లు, షేర్లు, డివిడెండ్లు, మ్యూచువల్ ఫండ్లు తదితర అనాధరించబడిన ఆర్థిక ఆస్తులకు సంబంధించి హక్కుదారులు, చట్టబద్ధ వారసులు ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని, అవసరమైన పత్రాలతో సంబంధిత బ్యాంకులు లేదా సంస్థలను సంప్రదించాలని సూచించారు. డి.సి. చారి, చీఫ్ మేనేజర్, SLBC, హైదరాబాద్; ఎస్. గోమతి, AGM, RBI; శ్రీమతి ఆశాలత, ప్రాంతీయ మేనేజర్,u తెలంగాణ గ్రామీణ బ్యాంక్; శ్రీమూర్తి, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ (LDM); వివిధ బ్యాంకుల బ్రాంచ్ మేనేజర్లు, ప్రజలు హాజరయ్యారు.

# పొలంబాటలో విద్యుత్ అధికారులు

### విద్యుత్ సమస్యలకు తక్షణ పరిష్కారం

**పాలకుర్తి వాణి, కొడకండ్ల :** స్టేషన్ ఘనపూర్ డివిజన్ పరిధిలోని కొడకండ్ల మండల శివారులోని మంగళవారం వ్యవసాయ పొలాల్లో రైతు పొలంబాట కార్యక్రమంలో (టిజిఎన్పిడిసిఎల్) స్టేషన్ ఘనపూర్ ఆపరేషన్ (డిఈ) బి.సారయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండల పరిధిలోని ఏఈల ఆధ్వర్యంలో ప్రతీవారం నిర్వహించే రైతు పొలంబాట కార్యక్రమాలతో రైతుల విద్యుత్ సరఫరా లోని సమస్యలు తక్షణమే పరిష్కరించే వీలు కలుగుతుందని చెప్పారు.విద్యుత్ అధికారులే వ్యవసాయ క్షేత్రాలవద్దకు వెళ్లి రైతుల సమస్యలు స్వంతంగా తెలుసుకొని పరిష్కరించే అవకాశం కలుగుతుందని దీనివల్ల రైతులకు మేలు జరుగుతుందన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎలాంటి విద్యుత్ సమస్య ఉన్నా ఏఈల దృష్టికి తెచ్చి పరిష్కరించు కోవాలన్నారు.రైతులు భద్రతా నియమాలను పాటించాలని, విద్యుత్ సిబ్బంది ప్రమేయం లేకుండా నియంత్రికల వద్ద ఎలాంటి సొంత రిపేర్లు చేయకూడదని చెప్పారు.బోరుబావుల వద్ద ఆటోమేటిక్ స్టార్టర్లను తొలగించి కెపాసిటర్లను అమర్చుకొని విద్యుత్ సరఫరాను ఆదాచేయాలన్నారు. జాఫర్గఢ్ మండలంలోని తిమ్మంపేటలో (ఏఈ) కొండా విశ్వ సాహితీ ఆధ్వర్యంలో నిర్వహించిన రైతు పొలంబాటలో (ఏడిఈ) ఆపరేషన్ ఘనపూర్ పాల్వాయి రణధీర్ రెడ్డి పర్యవేక్షించి రైతుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కొడకండ్ల (ఏఈ) రాకేష్, లైన్మెన్ కుమారస్వామి, నక్క శ్రీను, అనిల్ అన్నాండ్ ఉపేందర్, రైతులు పాల్గొన్నారు.





## పాలకుర్తిలో ఆయిల్ ఫామ్ కొనుగోలు కేంద్ర

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** పాలకుర్తిలో ఆయిల్ పామ్ గెలలు కలెక్షన్ సెంటర్ ఏర్పాటు చేయడం జరిగిందని ఆయిల్ ఫెడ్ మండల ఫీల్డ్ అధికారి వరుణ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు సోదరులు ఎలాంటి అపోహలు లేకుండా ఆయిల్ ఫామ్ సాగు చేయాలని అన్నారు. ఆయిల్ ఫెడ్ సంస్థ మార్కెటింగ్ ఏర్పాటు జరుగుతుందని అన్నారు. ప్రతి నెల ఒకసారి ఆయిల్ పామ్ గెలలు కొనుగోలు చేయటం జరుగుతుందని తెలిపారు. గెలలు ఫ్యాక్టరీ కి పంపిన 3 రోజులో రైతు బ్యాంకు ఖాతా లో కి డబ్బులు జమ అవుతాయని అన్నారు. రైతులు అందరూ ఆయిల్ ఫామ్ సాగు చేయడానికి ముందుకు రావాలని, ఆయిల్ ఫామ్ తోటలు సాగు చేయడంతో రైతులు ఆర్థికంగా రాణిస్తారని పాలకుర్తి మండల్ ఆయిల్ ఫెడ్ ఫీల్డ్ అధికారి వరుణ్ అన్నారు.



# సేంద్రియ వ్యవసాయం వైపు రైతులను ప్రోత్సహించాలి

- **స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి**
- **జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**



**పాలకుర్తి వాణి, జనగామ:** రైతులను సేంద్రియ వ్యవసాయం వైపు మల్లించినప్పుడే రైతులకు, ప్రజలకు మేలు జరుగుతుందని స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. రఘునాథపల్లి మండలం నీడిగొండలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, తెలంగాణ రైతు విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కిసాన్ మేళా కార్యక్రమంలో జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా తో కలిసి ఎమ్మెల్యే కడియం శ్రీహరి పాల్గొన్నారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ.. పత్తి సాగు, ఉత్పత్తి పెంచడానికి రైతులు, శాస్త్రవేత్తలతో కలిసి ఏర్పాటు చేసిన కిసాన్ మేళాను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## మెడికల్ ఆఫీసర్లు బాధ్యతగా ఉండాలి



**పాలకుర్తి వాణి, జనగామ :** ప్రతీ గర్భిణీ, శిశువు ఆరోగ్యం పట్ల మెడికల్ అధికారులు బాధ్యత యుతంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. ఐడీఓసీ (IDOC) లోని మినీ సమావేశ మందిరంలో శిశు మరణాల సమీక్ష (Child Death Review - CDR) మాతృ మరణాల సమీక్ష (Maternal Death Review - MDR) సమావేశం నిర్వహించారు. 2024-25, 2025-26 సంవత్సరాలకు సంబంధించిన శిశు, మాతృ మరణాల కేసులను సమగ్రంగా సమీక్షించి, భవిష్యత్తులో ఇలాంటి మరణాలు పునరావృతం కాకుండా అవసరమైన సరిదిద్దు చర్యలపై కలెక్టర్ మెడికల్ అధికారులతో సుధీర్ఘ చర్చించారు. కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడుతు.. జిల్లా వ్యాప్తంగా మాతృ, శిశు ఆరోగ్య సేవలను బాధ్యత యుతంగా అమలు చేయాలని.. ఆరోగ్య అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఏఎన్ఎం, ఆశా కార్యకర్తల పనితీరును క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని, అలాగే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు (PHCs), రిఫరల్ ఆసుపత్రులు, ప్రైవేట్ ఆసుపత్రుల మధ్య సమన్వయాన్ని మెరుగుపరచాలని సూచించారు. సమావేశాల్లో డా. కె. మల్లికార్జున రావు, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి (DMHO), జనగామ జిల్లాతో పాటు సంబంధిత కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఓ సిటీలో క్రిస్మస్ వేడుకలు

**పాలకుర్తి వాణి, వరంగల్ :** వరంగల్ ఓ సిటీలోని మంత్రి క్యాంప్ కార్యాలయ ఆవరణలో జిల్లా అల్పసంఖ్యాక వర్గాల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ముఖ్య అతిథిగా పాల్గొని కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ సత్య శారద, జీడబ్ల్యూ ఎంసీ కమిషనర్ చాహత్ బాజ్ పాయి, ఆర్డీవో సుమ, కార్పొరేటర్లు భోగి సువర్ణ, కావేటి కవిత, చింతాకుల అనిల్ కుమార్, పోశాల పద్మ, మరుపల్ల రవి, బాల్నే సురేష్, సోమిశెట్టి ప్రవీణ్ కుమార్, ఫుర్ఖాన్ తదితరులు పాల్గొన్నారు.



# అర్చక ఉద్యోగుల సమస్యను పరిష్కరించాలి

- **నేడు నల్లగొండలో అర్చక ఉద్యోగుల సదస్సు**
- **తెలంగాణ రాష్ట్ర అర్చక ఉద్యోగ జేఏసీ కన్వీనర్ డి వి ఆర్ శర్మ**



**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** తెలంగాణ దేవాలయ వ్యవస్థ కు పునాదులు అర్చక ఉద్యోగులు కానీ వేతన చెల్లింపుల్లో నిర్లక్ష్యానికి గురి అవుతున్నారు. నిత్యం దేవాలయాలలో ఆర్జిత సేవలు నిర్వహించి సమకూర్చిన ఆదాయం నుండి దేవాదాయ శాఖ అధికారులు ఏసీ ఆఫీసు నుండి కమీషనర్ ఆఫీసు వరకు ఎండోమెంట్ అడ్మినిస్ట్రేటివ్ ఫండ్ ద్వారా ట్రెస్సరీ వేతనాలు పొందుతున్నారు. అర్చక ఉద్యోగులకు 40 శాతం మందికి జీ ఐ ఏ ద్వారా ప్రభుత్వ ఉద్యోగుల మాదిరి సమాన వేతనం మాత్రమే ఇస్తున్నారు.ఇంకా 60 శాతం మంది అర్చక ఉద్యోగులకు కనీస వేతనం కూడా చెల్లించటం లేదు.1500 రూపాయల నెలసరి వేతనంకు కూడా పనిచేస్తున్నారు.అర్చక ఉద్యోగులకు సమాన పనికి సమాన వేతనం ఒకే శాఖ ఒకే వేతన విధానం ఉండాలి అని అర్చక ఉద్యోగ సంఘాలు కోరుతున్నాయి.పదవి విరమణ పొందిన అర్చక ఉద్యోగులకు 8 లక్షల రూపాయల గ్రాట్యుటీ మాత్రమే ప్రస్తుతం చెల్లిస్తున్నారు.పదవి విరమణ పొందిన అర్చక ఉద్యోగులకు కనీసం 25 లక్షలు చెల్లించాలని కోరుతున్నారు.5 సంవత్సరాల సర్వీసు పూర్తి చేసిన అర్చక ఉద్యోగుల ను సత్వరమే రెగ్యులర్ చేసి ప్రభుత్వ వేతనం చెల్లించాలి.అర్చక ఉద్యోగులకు హెల్త్ కార్డు మరియు వారాంతపు సెలవు మంజూరి కోసం దూప దీప నైవేద్య పథకం అర్చకులకు కనీస వేతనం, ఉద్యోగ భద్రత సాధన కోసం ఈ నెల 24 న ఉమ్మడి నల్లగొండ జిల్లాలో దర్వేశిపురం దేవాలయం లో విస్తృత సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని జనగాం,సూర్యాపేట,యాదాద్రి భువనగిరి నల్లగొండ జిల్లా లోని ప్రతి దేవాలయం లో పని చేస్తున్న అర్చక ఉద్యోగులు మరియు దూప దీప నైవేద్యం అర్చకులు ఈ సమావేశానికి హాజరు కావాలని సభ ను విజయ వంతం చెయ్యాలని తెలంగాణ అర్చక ఉద్యోగ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ డి.వి. ఆర్ శర్మ కోరారు.

# నిరంతరాయ విద్యుత్ సరఫరా అందించడమే లక్ష్యం

- **పవర్ ట్రాన్స్ఫార్మర్ ప్రారంభించిన ఎస్ఈ సంపత్ రెడ్డి**



**పాలకుర్తి వాణి, కొడకండ్ల :** స్టేషన్ ఘనపూర్ డివిజన్ పరిధిలోని కొడకండ్ల మండలం 33/11కేవి రామవరం విద్యుత్ ఉప కేంద్రంలో నూతన (5ఎంవిఎ) సామర్ధ్యం కలిగిన అదనపు (పవర్ ట్రాన్స్ఫార్మర్) మంగళవారం జనగాం జిల్లా టిజిఎన్పిడిసిఎల్ (ఎస్ఈ) సిహెచ్. సంపత్ రెడ్డి ప్రారంభించారు. ఈసందర్భంగా ఎస్ఈ మాట్లాడుతూ జిల్లా పరిధిలోని విద్యుత్ వినియోగదారులకు నిరంతరాయ,నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించడానికి,నిరంతరం కృషి చేస్తున్నామని అందుకు విద్యుత్ సిబ్బంది సైనికుల్లా పనిచేస్తున్నారన్నారు. సరఫరాలో ఓవర్లోడ్, లోఓల్టేజ్ లాంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటూ, ప్రణాళికా ప్రకారం అందుకు కావాల్సిన పరికరాలను అమర్చే కార్యక్రమం చేపట్టామన్నారు. అందులో భాగంగా భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని,మంగళవారం 33/11కేవి రామవరం విద్యుత్ ఉపకేంద్రంలో నూతన 5ఎంవిఎ సామర్ధ్యం కలిగిన అదనపు పవర్ ట్రాన్స్ఫార్మర్ ప్రారంభించామని,దీనివల్ల ఇకమీదట రామవరం సబ్స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో విద్యుత్ సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు ఉండవన్నారు,ఈ సందర్భంగా సెక్షన్ సిబ్బంది అధికారులను మర్యాదపూర్వకంగా ఘనంగా సన్మానించారు,ఈకార్యక్రమంలో ఘనపూర్ ఆపరేషన్ (డిఈ) బి.సారయ్య,ఏడిఈ/టిఆర్ఈ శ్రీధర్,కొడకండ్ల ఆపరేషన్ (ఏఈ) రాకేష్,ఏఈ/టిఆర్ఈ కుమారస్వామి,గుత్తేదారు సిద్దు నాయక్,రఘుచారి,తదితర సిబ్బంది పాల్గొన్నారు.

Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341